


# కరపత్రం

SINCE 2014

శుక్రవారం మే 23 2025 సంపుటి :0 సంచిక :220 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

# పాక్‌ను మోకాళ్ల మీద కూర్చోబెట్టాం: ప్రధాని మోదీ

- భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని మోదీ అన్నారు.
- ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లోనే బదులిచ్చాయని పేర్కొన్నారు.
- "ఆపరేషన్ సిందూర్" విజయవంతమైందని, ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని తెలిపారు.
- "సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు" అని వ్యాఖ్యానించారు.
- పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉందని, అణుబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదని స్పష్టం చేశారు.



మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ను ఉద్దేశించి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని రాజస్థాన్‌లోని బికనేర్‌లో మాట్లాడారు.
'సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది. అణుబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పేజి 2లో

## బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనబడుతోంది

కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి ఇందుకు నిదర్శనం
అమృత్ భారత్ పథకం కింద స్టేషన్ ఆధునీకరణ
ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్



మిగతాది 2లో

## దసరా రోజు కొమురవెల్లి రైల్వేస్టేషన్ ప్రారంభం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



మిగతాది 2లో

## భారాస అధినేత కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కవిత లేఖ



మిగతాది 2లో

## కాళేశ్వరంపై విచారణ పూర్తయ్యాక.. నోటీసులు ఇవ్వడమేంటి?: కేటీఆర్

కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు.



మిగతాది 2లో

# ఎమ్మెల్యేలూ.. మీ ఆలోచనేంటో చెప్పండి



జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో సీఎం మీటింగ్ పై సర్వత్రా చర్చ
లోకల్ బాడీ ఎన్నికలకు గ్రౌండ్ రిపోర్ట్ రెడీ చేస్తున్నారా
పాలనపై ఎమ్మెల్యేల అభిప్రాయం తీసుకుంటున్నారా
ఇంటెలిజెన్స్ రిపోర్టును, ఎమ్మెల్యేలతో భేటీలో వచ్చిన అంశాలను చెక్ చేసుకుంటున్నారా
తనతో భేటీ అయిన వాళ్ల పనితీరును అంచనా వేస్తున్నారా
ఇప్పటికే మూడు జిల్లాల ఎమ్మెల్యేతో భేటీ పూర్తి
చర్చనీయాంశంగా మారిన ముఖ్యమంత్రి రివ్యూలు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల వారీగా రివ్యూలు చేస్తున్నారు. ఎమ్మెల్యేలతో విడివిడిగా మాట్లాడుతున్నారు. ఇప్పటికే మూడు జిల్లాల రివ్యూలు పూర్తయ్యాయి. సమస్యలు ఏం ఉన్నాయ్.. ఏం చేద్దాం.. మీ పనితీరు ఎలా ఉంది.. ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది అంటూ ఆరా తీస్తున్నారని సమాచారం.
ఎమ్మెల్యేల ఆలోచనలేంటో చెప్పాలని కోరుతున్నారు. ఎమ్మెల్యేలకు ఉన్న ప్రజాసంబంధ అవసరాలు, బాధలు వినేందుకు తాను సిద్ధమంటున్నారు. ఇప్పటి వరకు నాగర్ కర్నూల్, మేడ్చల్ మల్కాజ్ గిరి, మెదక్ జిల్లాల ఎమ్మెల్యేలతో మాట్లాడారు.

మిగతాది 2లో

## జీళ్ళచెరువులో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు..





**- అభిషేకం, చాలీసా పారాయణము చేసిన భక్తులు..**
**- భక్తోత్సవంతో హనుమంతుడి ఊరేగింపు..**

**కూసుమంచి కరపత్రం ప్రతినిధి**

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో స్థానిక భక్త భజన కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, హిందూ సంస్కృతి సంప్రదాయ ప్రకారం వేడుకలు నిర్వహించారు. అర్చకులు చిలకమర్రి స్వామినాథన్ చార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహానికి 21 రకాల అభిషేకాలు చేసి, ప్రత్యేక పూజలు చేశారు. వందలాది మంది భక్తుల సమక్షంలో అభిషేకం జరిగింది. అనంతరం స్థానిక భక్త భజన కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ శ్రీరామ నామస్మరణ పాటలతో భజనలు చేశారు.

**అంగరంగ వైభవంగా ఊరేగింపు..**

హనుమాన్ జయంతి సందర్భంగా జీళ్ళచెరువు గ్రామాల్లోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నుంచి గ్రామం మొత్తం శ్రీ హనుమంతుని గ్రామ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక భక్త భజన కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోలాటాలతో, భజన పాటలతో ఎంతో వైభవ్వేత్తంగా ఆంజనేయుడు ఊరేగింపు జరిగింది. వీధి వీధిన ఆంజనేయస్వామికి మహిళలు, భక్తులు జలాభిషేకాలు చేస్తూ పూజలు చేశారు. దీంతో గ్రామ మొత్తం జై హనుమాన్, జై శ్రీరామ్ నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అంబాల సైదులు, పెంద్ర అంజయ్య, చెన్నా వెంకన్న, చెన్న విజయ్ కుమార్, మల్లెల రవికుమార్, గోగుల అంజయ్య, బొడ్డు నరేందర్, చెన్న వీరభద్రం, బూర్లే రవి, దొంతగాని వీరబాబు, ఎల్లయ్య, గుద్దటి బీషు, మదూరి నర్సింహాచారి, గోపి అంజి తదితర భక్తులు పాల్గొన్నారు..

## రూ. 2200 కోట్ల కిరు జల విద్యుత్ ప్రాజెక్టు అవినీతి

**కరపత్రం ప్రతినిధి న్యూఢిల్లీ,మే22:**
సుమారు రూ. 2200 కోట్ల విలువైన కిరు జల విద్యుత్ ప్రాజెక్టు సివిల్ వర్క్స కాంట్రాక్టుల మంజూరుకు సంబంధించి అవినీతి కేసులో జమ్మూ కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌కి ఉచ్చు బిగిస్తోంది. సీబీఐ ఆయనపై గురువారం ఛార్జిషీట్ దాఖలు చేసింది. కిష్త్వార్‌లో కిరు జల విద్యుత్ ప్రాజెక్టు టెంటర్ల పక్రియకలో జరిగిన అనుమానిత అక్రమాలకు సంబంధించిన కేసులో ఆయన ప్రమేయం ఉన్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్ గవర్నర్‌గా ఆగస్టు 23, 2018 నుండి అక్టోబర్ 30, 2019 వరకు పనిచేసిన మాలిక్, రెండు ÷ళైను క్లియర్ చేయడానికి తనకు రూ. 300 కోట్ల లంచం ఆఫర్ చేశారని గతంలో ఆరోపించారు, ఇందులో కిరు విద్యుత్ ప్రాజెక్టుకు చెందినది కూడా ఉంది.
ఈ కేసులో ఫిబ్రవరి 2024లో సీబీఐ దర్యాప్తులో భాగంగా ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్ లోని మాలిక్ నివాసాలతో పాటు 30కి పైగా ప్రదేశాల్లో సోదాలు నిర్వహించింది. మాలిక్‌తో పాటు ఆయన సహచరులు, కిరు జలవిద్యుత్ ప్రాజెక్టు అమలు చేస్తున్న చీనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్ట్ లిమిటెడ్(అ÷ఎఖఖఖఒ)తో సంబంధం ఉన్న అధికారులపై కూడా దాడులు జరిగాయి. అ÷ఎఖఖఖఒ మాజీ చైర్మన్ నవీన్ కుమార్ చౌదరి, మాజీ అధికారులు ఎంఎస్ బాబు, ఎంకే మిట్టల్, అరుణ్ కుమార్ మిశ్రా, వీరితో పాటు పటేల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ వంటి అనేక మంది వ్యక్తులు సీబీఐ రాడార్‌లోకి వచ్చారు. సీబీఐ చెబుతున్న దాని ప్రకారం, బోర్డు 47వ సమావేశంలో రివర్స్
వేలం ద్వారా ఈ -టెండరింగ్ ద్వారా ప్రాజెక్టును తిరిగి టెండర్ చేయాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ, దీనిని అమలు చేయలేదు, కాంట్రాక్టును చివరకు పటేల్ ఇంజనీరింగ్ లిమిటెడ్‌కి ఇచ్చారు. అయితే, తాను ఎలాంటి తప్పు చేయలేదని, ఈ దాడులు తనను బెదిరించే ప్రయత్నం అని సత్యపాల్ మాలిక్ అన్నారు. సీబీఐ చార్జిషీట్ తర్వాత, సత్యపాల్ మాలిక ఎక్స్ వేదిక ట్వీట్ చేశారు. 'నేను గత మూడు నుండి నాలుగు రోజులుగా అనారోగ్యంతో ఉన్నాను మరియు ఆసుపత్రిలో చేరాను. అయినప్పటికీ, ప్రభుత్వ సంస్థల ద్వారా నియంత నా ఇంటిపై దాడి చేస్తున్నాడు. నా డ్రైవర్ మరియు నా సహాయకుడిని కూడా అనవసరంగా దాడి చేసి వేధిస్తున్నారు. నేను రైతు కొడుకుని, ఈ దాడులకు నేను భయపడను. నేను రైతులతో ఉన్నాను.' అని అందులో పేర్కొన్నారు. లంచం ఆఫర్‌కి సంబంధించి సత్యపాల్ మాలిక్ బహిరంగ ఆరోపణల నేపథ్యంలో 2022లో సీబీఐ కేసు నమోదు చేసింది. ఆ తర్వాత దర్యాప్తులో భాగంగా కాంట్రాక్టు మంజూరులో అవకతవకలు జరిగాయనే ఆధారాలు బయటపడ్డాయి.

## దసరా రోజు కొమురవెల్లి రైల్వేస్టేషన్ ప్రారంభం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో రైల్వేల అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ( తెలిపారు. బేగంపేట, కరీంనగర్, వరంగల్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మహిళలే పని చేయబోతున్నారని తెలిపారు. దేశంలో 1,300 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ప్రమాదాలు జరగకుండా కవచ్ టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు.
"తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రూ.80 వేల కోట్ల పనులకు సంబంధించి ప్రణాళికలు చేస్తున్నాం. దసరా రోజు కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభిస్తాం. ఎంఎంటీఎస్ రెండో ఫేజ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. యాదగిరిగుట్టకు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తాం" అని కిషన్‌రెడ్డి తెలిపారు

## భారాస అధినేత కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కవిత లేఖ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారాస రజతోత్సవ సభలో భాజపాపై కేసీఆర్ పరిమితంగా మాట్లాడటంతో భవిష్యత్తులో ఆ పార్టీతో పొత్తు పెట్టుకుంటారన్న ఊహాగానాలు మొదలయ్యాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎల్కతుర్తి సభ అనంతరం అధినేత కేసీఆర్‌కు కవిత రాసినట్టుగా ఓ లేఖ బయటికొచ్చింది. గతంలో కవిత రాసిన లేఖల్లో ఉన్న దస్తూరితో.. ఈ లేఖలోని దస్తూరీ సరిపోలుతోంది. సభ విజయవంతమైనందుకు కేసీఆర్‌కు అభినందనలు తెలుపుతూ లేఖ రాసిన కవిత.. పాజిటివ్, నెగిటివ్ ఫీడ్‌బ్యాక్ పేరిట 8 అంశాలను ప్రస్తావించారు.
పార్టీ శ్రేణులు పూర్తి ఉత్సాహంతో ఉన్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వ్యక్తిగతంగా దూషించకపోవడం చాలా మందికి నచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం, తెలంగాణ గీతం గురించి ప్రస్తావిస్తారని భావించినట్టు తెలిపారు. మొత్తంగా అధినేత నుంచి మరింత పదునైన విమర్శలను పార్టీ శ్రేణులు ఆశించినట్టు లేఖలో పేర్కొన్నారు. ఇదే సమయంలో నెగిటివ్ ఫీడ్ బ్యాక్ పేరిట మరికొన్ని అంశాలను ప్రస్తావించారు. వక్ఫ్ బిల్లు, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అంశాలను ప్రసంగంలో ప్రస్తావించలేదని అన్నారు. పాత ఇన్‌ఛార్జిలనే నియమించడంతో.. పాత పద్ధతిలోనే ఉద్యమకారులకు సదుపాయాలు కల్పించలేదన్న సమాచారం వచ్చిందని పేర్కొన్నారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ-ఫామ్‌లు ఇన్‌ఛార్జిల ద్వారా కాకుండా.. అధినాయకత్వమే నేరుగా ఇవ్వాలని సూచించారు. సభా వేదికపైకి కేసీఆర్ వచ్చే వరకు మొదటి నుంచి ఉద్యమంలో ఉన్న వారితో మాట్లాడించి ఉంటే బాగుండేదని కవిత అభిప్రాయపడ్డారు. ధూం.. ధాం.. కార్యకర్తలను ఆకట్టుకోవడంలో విఫలమైందన్నారు. భాజపాను టార్గెట్ చేయాలని వ్యక్తిగతంగా తాను కూడా అనుకున్నానని, వారి బాధితురాలిని కాబట్టి అలా అనుకుని ఉండొచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ విఫలమైందని, భాజపా ప్రత్యామ్నాయం అవుతుందేమోనన్న ఆలోచనలు శ్రేణుల్లో ఉన్నాయని అన్నారు.
ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకుండా భాజపాకు సహకరించామన్న భావనను ప్రజల్లోకి కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లిందని కవిత పేర్కొన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు నిర్దిష్ట కార్యాచరణ ప్రకటిస్తారని.. లేదా మార్గనిర్దేశనం చేస్తారని అందరూ భావించినట్టు తెలిపారు. జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే స్థాయి నాయకులు కూడా చాలా మంది కేసీఆర్‌ను కలవడం లేదని బాధపడుతున్నారని పేర్కొన్న కవిత.. కొంత మందికి మాత్రమే అవకాశం ఉంటుందని భావిస్తున్నారని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండాలని, ఇప్పటికైనా ఒకటి రెండ్రోజుల పాటు పార్టీ ప్లీనరీ నిర్వహించాలని కవిత సూచించారు. ఈ విషయాలపై కాస్త సీరియస్‌గా ఆలోచించాలని తండ్రి కేసీఆర్‌ను ఎమ్మెల్సీ కవిత కోరారు. ఇంత సుదీర్ఘంగా లేఖ రాసినందుకు క్షమించాలని ఆమె పేర్కొన్నారు.

## కాళేశ్వరంపై విచారణ పూర్తయ్యాక.. నోటీసులు ఇవ్వడమేంటి?: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఒక బ్యారేజీలో 2 పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారని విమర్శించారు. మేడిగడ్డ పగుళ్లకు బహుశా కాంగ్రెస్ వాళ్లే కారణం కావొచ్చని ఆరోపించారు. వాళ్లే మేడిగడ్డకు బాంబులు పెట్టారని అనుమానం వ్యక్తం చేశారు. కమీషన్ల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే కాళేశ్వరం డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. ఘోష్ విచారణ పూర్తయిందని అని చెప్పి.. ఇప్పుడు నోటీసులు ఇవ్వడమేంటని ప్రశ్నించారు.
"సీఎం రేవంత్‌రెడ్డి అపరిచితుడిలా ఉన్నారు. అప్పు పుట్టలేదని రెమో అంటారు.. రూ.లక్షా 60వేల కోట్లు రాము అప్పు చేశారు. ఉన్న డిక్లరేషన్లకే దిక్కు లేదు.. ఇప్పుడు నల్లమల డిక్లరేషన్ ఎందుకు?నెల రోజులుగా సీఎం మదిలో ఉన్నవి వరల్డ్ బ్యూటీస్, కేసీఆర్‌కు నోటీసులు. మేము కట్టిన వాటి ముందు వరల్డ్ బ్యూటీస్ ఫొటోలు దిగుతున్నారు"అని కేటీఆర్ అన్నారు.

## హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తాం: కేంద్రమంత్రి కుమారస్వామి




దిల్లీ: ప్రధాన మంత్రి ఈ-డ్రైవ్ పథకంకింద హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తామని కేంద్ర మంత్రి కుమారస్వామి తెలిపారు. రాష్ట్రాలకు ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై కుమారస్వామి గురువారం ఓ ప్రకటన చేశారు. పీఎం ఈ-డ్రైవ్ కింద 11వేల ఈ- బస్సులు మంజూరు చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. సుమారు 11వేల ఈ-బస్సులను 5 నగరాలకు కేటాయిస్తామన్నారు. వీటిలో బెంగళూరుకు 4,500, దిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు 1000, సూరత్‌కు 600 బస్సులు కేటాయిస్తామని పేర్కొన్నారు. మొత్తం 14,028 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. పీఎం ఈ-డ్రైవ్ కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేంద్రం రూ.10,900 కోట్లు కేటాయించినట్టు తెలిపారు.

## ఎమ్మెల్యేలూ..మీ ఆలోచనేంటో చెప్పండి

మొదటి పేజీ తరువాయి

గతంలో మాదిరి కాకుండా ఈసారి ఒక్కో ఎమ్మెల్యేతో విడివిడిగా భేటీ అయినట్టు తెలిసింది. ప్రతి ఎమ్మెల్యేతో 10 నుంచి15 నిమిషాలపాటు మాట్లాడిన సీఎం ఎమ్మెల్యేల అభిప్రాయాలను వినడంతోపాటు వారికి దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. నియోజకవర్గాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకురావాలని, కాంగ్రెస్ నుంచి గెలిచిన ప్రతి ఎమ్మెల్యే తనకు సమానమేనని, అందరికీ తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు.

**పంచాయతీ ఎన్నికల కోసమేనా**

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతన్నట్టుగా కనిపిస్తోంది. ఇందులో భాగంగానే సీఎం జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారని, నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నారని సమాచారం. ఈ క్రమంలోనే సర్పంచులకు ప్రభుత్వం బకాయి పడి ఉన్న బిల్లులను రిలీజ్ చేసిందని సమాచారం. రూ. 10 లక్షల లోపు ఉన్న బిల్లులను ప్రభుత్వం రిలీజ్ చేసింది.
నిన్న ఒక్క రోజే 153 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులను ప్రభుత్వ విడుదల చేసింది. త్వరలోనే రైతు భరోసా వేసేందుకు కూడా సిద్ధమవుతోందని సమాచారం. జూన్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహిస్తే ఎలా ఉంటుందనే ప్రస్తావన కూడా ఈ సందర్భంగా వచ్చినట్టు సమాచారం. మొదట పంచాయతీ ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనుందనే చర్చ ఉంది.

**సీఎం దగ్గర ఇంటెలిజెన్స్ రిపోర్ట్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో నియోజకవర్గాల వారీగా ఇంటెలిజెన్స్ రిపోర్టును తెప్పించుకున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే పలు హామీలను అమలు చేసిన దరిమిలా గ్రౌండ్ రిపోర్ట్ ఏమిటన్న అంశంపై క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరించారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలతో విడివిడిగా భేటీ అవుతూ.. స్థానిక అంశాలపై చర్చిస్తూ వాటిని పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్న క్రమంలో వారి పనితీరుపైనా చర్చ జరుగుతోందని సమాచారం.

## బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనబడుతోంది

మొదటి పేజీ తరువాయి

గతంలో బీఆర్ఎస్ సహా కొన్ని పార్టీల నాయకులు రైల్వే అభివృద్ధిపై కేవలం లేఖలు రాసి బాధ్యతను దులుపుకున్నారని, కానీ అలా కాకుండా తాము అభివృద్ధికి కట్టుబడి పనిచేశామని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు అభివృద్ధి కనిపిస్తున్న తరవాత కూడా ఇదంతా తమ వల్లే జరిగిందని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. మాటలకే పరిమితమవ్వకుండా వాస్తవిక ఫలితాలు చూపాలన్నది ప్రధాన విషయం. బుల్లెట్ దిగిందా? లేదా? అనేది ప్రజలే తేల్చాలని బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.అమృత్ భారత్ పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో కరీంనగర్ స్టేషన్ మార్పే నిదర్శనమన్నారు. అలాగే, జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ పథకంలో చేర్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.61 కిలోమీటర్ల మేర ఈ లైన్ నిర్మాణానికి సర్వే పూర్తయ్యిందని, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా సిద్ధమైందని చెప్పారు. దీని కోసం రూ.1480 కోట్ల వ్యయం అంచనా వేసినట్టు వివరించారు. త్వరలో కేంద్రం దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్య రైలు నడిపేందుకు తనతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా లేఖలు రాశారని చెప్పారు. అయితే, రద్దీ , సాంకేతిక కారణాల వల్ల అది సాధ్యపడ లేదని, ప్రస్తుతం వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును నాలుగు సార్లు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా రూ.25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, వాటిలో భాగంగా రూ.2 వేల కోట్లతో ఆధునీకరించిన 103 స్టేషన్లను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారని అన్నారు. కరీంనగర్ స్టేషన్ కూడా వాటిలో ఒకటి. రూ.27 కోట్ల వ్యయంతో జరిగిన ఆధునీకరణ పనుల తరువాత కరీంనగర్ రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని తెలిపారు. ఎయిర్‌పోర్టు స్థాయిలో సదుపాయాలు కలిగిన ఈ స్టేషన్‌లో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఎసీ/నాన్‌ఎసీ వెయిటింగ్ హాల్స్, ఫుడ్ కోర్టులు, టాయిలెట్లు, సోలార్ ఎ÷-లాంట్ వంటి అనేక సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలు సెల్ఫీలు తీసుకునే స్థాయికి ఇది చేరిందని ఆయన తెలిపారు. గత 11 ఏళ్లలో రాష్ట్రంలో 20కి పైగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని, మొత్తం 2,298 కిలోమీటర్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక్క తెలంగాణకే రూ.42,119 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మాత్రమే రూ.5,337 కోట్ల బ్జడెట్ కేటాయించామన్నారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను త్వరలో అమృత్ భారత్ పథకంలో చేర్చుతామని, ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో కూడా ఒక లైన్‌ను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హసన్‌పర్తి-కరీంనగర్ నూతన రైల్వే మార్గానికి సంబంధించిన అన్ని చర్యలు వేగంగా పూర్తవుతాయని తెలిపారు.

## పాక్‌ను మోకాళ్ల మీద కూర్చోబెట్టాం: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన నీరు ఇక పాక్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే.. గట్టి గుణపాఠం తప్పదు" అని రాజస్థాన్ వేదికగా హెచ్చరికలు చేశారు.
"భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం. భారత రైలు నెట్‌వర్క్ ఆధునికీకరిస్తున్నాం. వేగం, పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు" అంటూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునర్నిర్మించిన దేశ్‌నోక్ స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే బికనేర్-ముంబయి ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే దేశ్‌నోక్‌లోని కర్ణిమాత ఆలయంలో పూజలు చేశారు.

# ప్రారంభమైన రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

**గాజెంగి మహేశ్వర్, మెటుపల్లి కరపత్రం ప్రతినిధి**

రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు గురువారం ప్రారంభమైయ్యాయి.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల పరిధిలో గ్రామాల యువకులు రాజీవ్ యువ వికాసం పథకం 2024-25 సవత్సరంనకు గాను కేటాయించబడిన బ్యాంకు అనుసంధాన స్వయం ఉపాధి పథకాలకు వ్యక్తిగత రుణాల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు ఎస్టి కార్పోరేషన్ వారిగా, ఇబ్రహింపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి కమిటీ



ఆధ్వర్యంలో, సంబంధిత భ్యాంకు అదికారులు ఇంటర్వ్యూ నిర్వహించారు.లబ్దిదారుల నుండి ఆన్లైన్ దరఖాస్తు ఫారం,ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్, కుల ధృవీకరణ పత్రము,ఆదాయ ధృవీకరణ



పత్రము,బ్యాంక్ ఖాతా,రెండు ఫోటోలు,పాన్ కార్డ్ లను పరిశీలించారు. ఇంటర్వ్యూకు భారీగా యువత తరలి వచ్చారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదకుంటుబాలకు చేయూత

## - చెక్కులు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

**గాజెంగి మహేశ్వర్, మెటుపల్లి కరపత్రం ప్రతినిధి**

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదకుంటుబాలకు ప్రభుత్వం చేయూత నిస్తున్నదని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన లబ్ధిదారులకు 8 లక్షల 28 వేల రూపాయల విలువగల 28 చెక్కులను ఎమ్మెల్యే అందించారు.

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.**



ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ నియోజక వర్గం లోని ప్రజలు అనారోగ్యం పాలు అయితే తనను సంప్రదించి ఆసుపత్రి బిల్లులు అందిస్తే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా డబ్బులు వచ్చేలా



చూస్తానన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు నేమూరి సత్యనారాయణ, నోమల లక్మరెడ్డి, పుప్పాల నర్సయ్య, దోంతుల తుక్కరాం, జాజల జగన్ రావు, రెబ్బటి రాజేంధర్, నల్ల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆయన చూపు సజీవం..!

- అనారోగ్యంతో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి మృతి
- విషాదంలో కూడా తండ్రి నేత్రాలను దానం చేసిన కొడుకులు, బిడ్డలు
- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ
- కుటుంబాన్ని అభినందించిన ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

తండ్రి మరణించిన దుఃఖంలో కూడా... ఇద్దరు అందులకు చూపును ప్రసాదించాలనే సామాజిక దృక్పథంతో.. తండ్రి నేత్రాలను దానం చేసిన కొడుకులు, కూతుర్లు పెద్దపల్లి జిల్లాలో పలువురికి ఆదర్శంగా నిలిచారు. గోదావరిఖని ఫైవిఇంక్లైన్ ఏరియాలో నివాసం ఉంటున్న ముత్యాల కనకయ్య అలియాస్ మొండయ్య (82) అనే సింగరేణి రిటైర్డ్ కార్మికుడు బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందాడు. కనకయ్యకు భార్య లక్ష్మీ, కొడుకులు చంద్రమౌళి, సంపత్, రాజన్న తోపాటు కూతుళ్లు



సమ్మక్క, అనసూయ ఉన్నారు. తండ్రి నేత్రాలను దానం చేస్తే ఇద్దరికీ కంటి చూపును ప్రసాదించవచ్చని ఓదెలలో ఫిట్టర్ గా పని చేస్తున్న మృతుని కుమారుడు చంద్రమౌళికి, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి అవగాహన కల్పించారు. స్పందించిన చంద్రమౌళి కుటుంబ సభ్యులతో మాట్లాడి తండ్రి కళ్లను దానం చేయడానికి అంగీకారం తెలిపారు. గురువారం సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ కనకయ్య మరణించినా, ఆయన చూపు మాత్రం సజీవంగా మరో ఇద్దరి దేహంలో ఈ లోకాన్ని చూస్తాయన్నారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా మరో ఇద్దరికి చూపును ప్రసాదించడానికి ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. నేత్రదాత కుటుంబ సభ్యులకు, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ అభినందన పత్రాన్ని మాజీ సర్పంచ్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు. నేత్రదాత కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు.

# సింగరేణి సేవా సమితి స్టాల్ ను సందర్శించిన ప్రపంచ సుందరీమణులు

## - సేవా సమితి ఉత్పత్తులపై ప్రశంసలు

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

ప్రపంచ అందాల పోటీల నేపథ్యంలో గురువారం హైదరాబాద్ లోని శిల్పారామాన్ని సందర్శించిన అనంతరం ప్రపంచ సుందరీమణులు పక్కనే ఉన్న ఇందిరా మహిళా శక్తి బజారును సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి స్వయం ఉత్పత్తిదారుల వస్తు విక్రయశాలను కూడా వారు సందర్శించారు. వివిధ ఏరియాల నుండి సింగరేణి సేవా సమితిలో శిక్షణ పొందిన మహిళలు తయారుచేసి విక్రయశాలలో ఉంచిన బ్యాగులు, చేతి పర్సులు, మగ్గం వర్క్ చేసిన దుస్తులను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విక్రయశాలలో ఉన్న స్వయం ఉత్పత్తి యూనిట్ల మహిళలతో ముచ్చటించి సెల్ఫీలు దిగారు. వివిధ ఉత్పత్తుల తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు చక్కగా ఉన్నాయి అంటూ ప్రశంసలు కురిపించారు. ప్రపంచ స్థాయి సుందరీమణుల నుంచి ప్రశంసలు అందుకోవడం మాకు గర్వకారణమని




సమితి సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తమకు సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ ఇప్పించి స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించిన సింగరేణి యాజమాన్యానికి, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి స్టాల్ ఏర్పాటుకు అవకాశం కల్పించిన సీఎండీ ఎన్.బలరామ్ కు స్టాల్ లో ఉన్న సేవా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మారుమూల ప్రాంతంలో ఉన్న తమకు హైదరాబాద్లో స్టాల్ తో పాటు వసతి, రవాణా సదుపాయాన్ని కల్పించడమే కాకుండా ప్రపంచ సుందరీ మణులను ఇక్కడకు తీసుకొచ్చి తమ ఉత్పత్తులకు ప్రచారం కల్పించిన సెర్ఫ్ సీఈవో శ్రీమతి దివ్యా దేవరాజన్ కు ధన్యవాదాలు తెలిపారు.

# నిరుపేద యువతి వివాహానికి రూ.5 వేల ఆర్థిక సహాయం



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

భరోసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద నిరుపేద యువతి వివాహానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. గోదావరిఖని జిఎం కాలనీలో నివాసముండే తాహెరాకు తల్లిదండ్రులు చిన్నప్పుడే మరణించారు. వారి తాత, నానమ్మ పెళ్లి సహాయానికై ఎదురుచూస్తున్నారు. విషయం తెలుసుకున్న భరోసా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు నసీమా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. 32వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఐత శివ రూ.3 వెలు, ఆర్కే గ్రూప్ చైర్మన్ రాజ్ కుమార్ రూ.2 వెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులు బొల్లం మధుబాబు, రాజేష్, వహీద్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఏసీపీ రాఘవేంద్ర రావు, ఇన్స్పెక్టర్ ప్రేమ్ లకు ఘన వీడ్కోలు



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

రామగుండం పోలీస్ కమీషనరేట్ స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏసీపీగా సేవలందించిన ఏసీపీ రాఘవేంద్ర రావు ఇటీవల ఏసీపీ, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్ సిటీ, ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, కొమురం భీమ్,ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీపీ పోలీసు కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఏసీపీ రాఘవేంద్ర రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ కు శాలువా కప్పి, మెమెంటో అందిస్తూ విధుల పట్ల వారి అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో వారు నిర్వర్తించిన విధులను సీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపి అడ్మిన్ సి. రాజు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పాక్ ఉగ్రవాద చర్యలకు మద్దతు ఇవ్వొద్దు టర్కీకి ఘాటుగా హెచ్చరించిన భారత్

**న్యూఢిల్లీ,మే22 కరపత్రం ప్రతినిధి**

పాకిస్తాన్‌కి ఇటీవల కాలంలో టర్కీ మద్దతు ఇవ్వడంపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. టర్కీకి బలమైన సందేశాన్ని పంపింది. పాకిస్తాన్ నుంచి వస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని పరిష్కరించడానికి టర్కీ పనిచేయాలని భారత్ ఆశిస్తున్నట్లు ప్రభుత్వం గురువారం తెలిపింది. ఉగ్రవాదాన్ని దేశ విధానంగా ఉపయోగించుకోకుండా పాకిస్తాన్‌ని నిరోధించడానికి, దశాబ్దాలుగా ఆశ్రయం ఇస్తున్న ఉగ్రవాద ఎకో సిస్టమ్‌పై విశ్వసనీయమైన, ధ్రువీకరించదగిన చర్యలు తీసుకోవాలని న్యూఢిల్లీ టర్కీని కోరింది. 'పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం మానేయాలని మరియు దశాబ్దాలుగా అది పెంచి పోషిస్తున్న ఉగ్రవాద పర్యావరణ వ్యవస్థపై విశ్వసనీయమైన,ధృవీకరించదగిన చర్యలు తీసుకోవాలని టర్కీ గట్టిగా కోరుతుందని మేము ఆశిస్తున్నాము. సంబంధాలు ఒకరి ఆందోళనలకు మరొకరి సున్నితత్వంపై ఆధారపడి ఉన్నాయి' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియా సమావేశంలో అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత టర్కీ, పాకిస్తాన్‌కి మద్దతు ఇచ్చింది. భారత్ పై దాడి చేయడానికి పాకిస్తాన్ టర్కీ తయారీ డ్రోన్లను ఉపయోగించింది. ఇదే కాకుండా, వీటిని ఆపరేట్ చేయడానికి ఇద్దరు టర్కిష్ వ్యక్తుల్ని నియమించింది. అయితే, భారత్ జరిపిన దాడుల్లో టర్కీ డ్రోన్లు ధ్వంసం కావడంతో పాటు ఇద్దరు వ్యక్తులు కూడా మరణించారు. ఈ నేపథ్యంలోనే భారత్, టర్కీ మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. టర్కీ నుంచి భారత్‌కి దిగుమతి అయ్యే ఆపిల్స్‌ని భారత వ్యాపారులు కొనడం లేదు. దీంతో పాటు టర్కీకి వెళ్లే టూరిస్టుల సంఖ్య చాలా తగ్గింది. ఇదే కాకుండా, ఎయిర్ పోర్టు గ్రౌండింగ్ సేవలు అందించే, టర్కీకి చెందిన సంస్థ సెలిబి అనుమతిని రద్దు చేసింది.

# భాగ్యరెడ్డి వర్మకు నివాళి

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

భాగ్యరెడ్డి వర్మ జయంతి పురస్కరించుకొని గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, అధికారులు, సిబ్బంది ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసిన అనంతరం డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీ హరి, రెవెన్యూ అధికారి ఆంజనేయులు, అకౌంట్స్ ఆఫీసర్ రాజు, ఎఇ చంద్రమౌళి, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి, హెల్త్ అసిస్టెంట్ సంపత్, జూనియర్ అసిస్టెంట్ శంకర్ స్వామి, మెప్మా టిఎంసి మౌనిక, సిఓలు , వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి వ్యాళ్ల హరీష్ రెడ్డి పౌండేషన్ చేయూత

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి రామగుండం నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటూ అండగా నేనున్నానని నిలుస్తున్నారు. ఈ మేరకు గురువారం రామగుండం కార్పొరేషన్ ఎనిమిదవ డివిజన్ పరిధిలో తల్లితండ్రులు లేని నిరుపేద యువతి తహేరా వివాహాన్ని నానామ్మ తాతలు నిర్వహిస్తున్నారని, వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించాలని విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి ఆదేశాలతో, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికారం ప్రతినిధి ఎండి జాహిద్ పాష ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ఎన్ వి రమణారెడ్డి, మాజీ



కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను హాజరై వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా యువతి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం లోని నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా నేనున్నానంటూ విహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అండగా వ్యాళ్ళ హరీష్ రెడ్డి నిలుస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి అందరికి అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ.. వారికి పేద ప్రజల పక్షాన నిలిచేందుకు భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా హరీష్ రెడ్డికి యువతి కుటుంబ సభ్యుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సున్నిబరేలివి ఆర్గనైజేషన్ అధ్యక్షులు అఫ్జల్ రజ్వి అడ్వకేట్, షానవాజ్ రాజా, వంశీకృష్ణ, రోడ్డ సంపత్, గుండవేని సంతోష్ యాదవ్, సువర్ణ నాగేశ్వరరావు రాణి తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త వారి సేవలు చిరస్మరణీయం

– పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

సంఘ సంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన అందరికి ఆదర్శమైన రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. సంఘ సంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సంఘ సంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకోని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సీపీ మాట్లాడుతూ సంఘసంస్కర్త భాగ్యరెడ్డివర్మ హైదరాబాద్ సంస్థానంలో సంఘ సంస్కరణకు కృషి చేసిన మహోన్నతుడు, సంఘ సంస్కరణల కోసం అనేక పోరాటాలు చేశారని తెలిపారు. ఆంధ్రసభ స్థాపకుడిగా హైదరాబాద్‌లో దళిత పాఠశాలను ప్రారంభించి, దళిత అభ్యున్నతికి ఎంతగానో కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం, ఆర్ఐ లు దామోదర్, వామన మూర్తి, మల్లేశం, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, అర్మ్డ్, స్పెషల్ పార్టీ, తదితరులు పాల్గొన్నారు.

# కగార్ పేరుతో మావోయిస్టులను కాల్చి చంపడంపై సీపీఐ(ఎం) ఖండన

**– కేంద్రం ప్రభుత్వం శాంతిచర్చలు జరపాలి : సిపిఐ(ఎం) పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము**

కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట మే 22

ఇల్లందకుంట మండల కేంద్రంలో మాట్లాడుతూ.చత్తీస్‌ఘడ్‌లోని నారాయణపూర్ అడవుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావుతోపాటు 27 మంది మావోయిస్టులను కేంద్ర బలగాలు కాల్చి చంపడాన్ని సీపీఐ(ఎం) పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఒకవైపు మావోయిస్టులు చర్చలు జరుపుదాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం, ఆయుధాల విషయాన్ని కూడా చర్చిద్దామంటూ కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశారనీ, లేఖలు రాశారని గుర్తు చేశారు. అయినా కేంద్ర ప్రభుత్వం మూర?ంగా నక్సలైట్లను అదేవిధంగా ఆ పేరుతో గిరిజనులను కాల్చి చంపే నరహంతక చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. గత



నాలుగు నెలల నుండి కేంద్ర బలగాలు చత్తీస్గడ్ జార?ండ్ తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో కుబింగ్ పేరుతో దాదాపు 500 మంది నక్సలైట్లను చంపినామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రెస్ మీట్ పెట్టడం అదేవిధంగా 2026 మార్చి 31 వరకు ఈ దేశంలో నక్సలైట్లను చంపుతామని డెడ్ లైన్ పెట్టడం సరైన విధానం కాదని మావోయిస్టులు ఈ దేశంలోనే అట్టడుగు వర్గాలకు వారి సమస్యలను పరిష్కరించాలని వారు అడవి బాట పట్టారని వారితో చర్చలు జరిపి ప్రజా సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి నంబాల కేశవరావు ని పట్టుకుని చంపి ఎన్కౌంటర్లు మృతి చెందారని తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని చత్తీస్‌ఘడ్ అడవుల్లో కార్పొరేట్ సంస్థలకు అక్కడ ఉండే ఖనిజ సంపాదనంతా ధారాదత్తం చేయడానికి ఆటంకంగా ఉన్నది కాబట్టి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మావోయిస్టుల చర్చల ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి శాంతియుత వాతావరణానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అమాయక ప్రజలపై సాగిస్తున్న నరమేధానికి స్వస్తి పలకాలని కోరారు.

# పార్కు స్థలం ప్రభుత్వానిదే.....



కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

జవహర్ నగర్ పరిధిలోని ప్రభుత్వ భూముల సర్వే నెంబర్ 510లో వివాదాస్పదంగా మారిన నందనవనం పార్కు ప్రభుత్వాన్నిదేనని కాప్రా తహసిల్దార్ సుచరిత స్పష్టం చేశారు. గురువారం ఆనంద్ నగర్ కాలనీలోని పార్క్ స్థలాన్ని తాసిల్దార్ రెవెన్యూ మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కొందరు ప్రైవేటు వ్యక్తులు సర్వే నెంబర్ 510 లో 17 గుంటల ప్రభుత్వ స్థలాన్ని తమదిగా పేర్కొంటూ తప్పుడు పత్రాలతో న్యాయస్థానాన్ని ప్రజలను తప్పుదోవ పట్టించినట్లు తెలిపారు .2021 మే 27న అప్పటి కమిషనర్ గోపి ఆధ్వర్యంలో జాయింట్ కమిషన్ ఏర్పాటు చేసి ఈ స్థలంలో పంచనామా నిర్మించినట్లు తెలిపారు.అక్కడ గత 20 ఏళ్లుగా ఎలాంటి నిర్మాణాలు లేవని ప్రైవేటు వ్యక్తులు తప్పుడు ఇంటి నెంబర్లతో పార్కు స్థలాన్ని తమదిగా పేర్కొంటూ న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించారని అప్పటి కమిషన్ స్పష్టం చేసిందని తెలిపారు.న్యాయస్థానం తుది తీర్పు వెలువడే వరకు ఈ స్థలం ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుందని తహసీల్దార్ సుచరిత స్పష్టం చేశారు .ఎవరైనా ఆక్రమణలకు యత్నిస్తే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

# బస్సు పాస్ సెంటర్ ఆ...? బూతు బంగ్లా నా...?



కిరణ్ చిట్యాల,కరపత్రం ప్రతినిధి

దిల్సుఖ్నగర్ లో ఉన్న లోకల్ బస్సు పాస్ సెంటర్ పరిస్థితి చూస్తే ఒక బూతు బంగ్లా గా ఉన్నదని బస్సు పాస్ సెంటర్కి వచ్చిన వారు అనుకుంటున్నారు. పట్టించుకునే వారు లేరు. కొద్దిపాటి వర్షానికి బస్ పాస్ సెంటర్లోకి నీరు చేరుతున్న, అటెండర్లు కానీ



స్వీపర్లు గానీ ఎవరూ లేక చెత్తతో నిండిన పట్టించుకునే నాధుడు కరువైనాడు. బస్ పాస్ సెంటర్కి వస్తున్నటువంటి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. అక్కడ ఉన్నటువంటి స్టాఫ్ వారిని అడగగా నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలకు ఇబ్బందిగా



మారింది. సదరు వికలాంగుడు అయినా యాదగిరి సదరన్ బస్సు పాస్ కొరకు వస్తే సంతకం చేయడానికి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మేడం ఇంకా రాలేదు. ఇదేమిటని కాంట్రాక్టు ఉద్యోగులను అడుగగా దురుసుగా సమాధానం చెప్పడం కోస మెరుపు.

# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు...

కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 22

జమ్మికుంట: దళిత వైతాళికుడిగా పేరుగాంచిన భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసారు. సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం స్వతంత్ర రాకముందు నుండే 1906 నుండి 1930 వరకు అనేక సంఘ సంస్కరణలు చేపట్టి, ఆంధ్రా సభ అనే సంస్థను స్థాపించి, 23 దళిత మహిళల హాస్టల్ లను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి





కృషి చేసిన గొప్ప వ్యక్తి ఆయన అన్నారు. అందులో భాగంగానే దళితుల అభ్యున్నతికి సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలు, దళిత మహిళల అభ్యున్నతి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. నేటి యువతరం ఆయన చూపిన బాటలో నడిచి, సమసమాజ స్థాపనకు



కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నరేష్, వికాస్ , ఆర్.ఐ. భాస్కర్, సినియర్ అసిస్టెంట్ వాణి,టీపీబీ ఓ దీపికా, ఎస్ ఐ. మహేష్,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్,కుమార్, మొగిలయ్య, పాషా, కుమార్ ,రాజేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయ ధ్వజస్తంభానికి ఆర్థిక సహాయం:





కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

హనుమాన్ దేవాలయ ధ్వజస్తంభానికి భాంమ్ల నాయక్ తండా తాజా మాజీ సర్పంచ్ రాజు నాయక్ గురువారం ఆర్థిక సహాయం చేశారు.పాలకుర్తి మండలం భామల నాయక్ తండా గ్రామపంచాయతీలో అంతర్భాగమైనటువంటి రాజీవ్ తండాలో హనుమాన్ దేవాలయ ధ్వజస్తంభానికి గ్రామ మాజీ సర్పంచ్ రాజు నాయక్ 15 వేల 21 రూపాయలు తన వంతు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతు దేవాలయానికి మున్ముందు తనవంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ఇస్లావత్ సారయ్య, వైస్ చైర్మన్ ఇస్లావత్ కిషన్, సెక్రటరీ బాధవత్ రాజు, ఇస్లావత్ రాజు,బాధవత్ రాజు, , సంపత్, మురళి, భూక్యా శ్రీనివాస్, భూక్యా రాజేష్,బాధవత్ రాజేష్,ఇస్లావత్ శ్రీనివాస్, భూక్యా సమ్మయ్యా,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నివాళి.. భాగ్యరెడ్డి వర్మ కి

కిరణ్ చిట్యాల,కరపత్రం ప్రతినిధి

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప మహనీయులు, గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని డీసీపీ అడ్మిన్ ఇందిరా కొనియాడారు. ఈరోజు రాచకొండ పోలీస్ కార్యాలయం నేరద్మేట్ లో









భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.